| Publication: Andhra Prabha | Page no: 17 |
|---|---|
| Edition: Print | Date: 30.08.22 |


ఆంధ్రప్రభ

# సోషల్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ 2022 ఫైనలిస్టులుగా ఐదుగురు ఎంపిక

హైదరాబాగ్, ఆగస్టు 29 (ప్రభ న్యూస్) : ఛాంపియన్స్ ఆఫ్ ఎ బెటర్ టుమారో - ఐదుగురు అగ్రగామి సామాజిక ఆవిష్కర్తలు ప్రతిష్టాత్మక సోషల్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ ఇండియా 2022కి ఫైనలిస్టులుగా ఎంపికయ్యారు. ఒసామా మంజార్, డిజిటల్ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్, అజైత షా, ఫ్రాంటియర్ మార్కెట్స్, అనికేత్ డోగర్, హక్దర్శక్, విల్మా రోడ్రిగ్స్‌సాహస్ జీరో వేస్ట్ అండ్ ఎన్జీఓ సాహస్, మీరా షెనాయ్, యూత్4జాబ్స్ ఎంపికయ్యారు. 13వ సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ (ఎస్ఈఓవై) అవార్డు - ఇండియా 2022 విజేతను సెప్టెంబర్ 15న జరిగే ఈవెంట్‌లో ప్రకటిస్తారు. ఈ అవార్డు ప్రదానోత్సవానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ ఉద్వేగభరితమైన వ్యక్తుల అసాధారణ సహకారాన్ని అభినందిస్తారు. ఎస్ఈఓవై ఇండియా విజేత, ఫైనలిస్టులు స్టాన్‌ఫోర్డ్ సీడ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రోగ్రామ్ కోసం హిందుస్థాన్ టైమ్స్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కూడా పొందుతారు. ఎస్ఈఓవై అవార్డు - ఇండియా 2022 ఫిబ్రవరి 2022లో దరఖాస్తులను ప్రారంభించింది.

Date: 30/08/2022, Edition: Hyderabad District, Page: 17
Source : https://epaper.prabhanews.com/